

▲ చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్‌ను ఆశీర్వదించాలని కోరుతున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

## కాంగ్రెస్ వస్తే రాష్ట్రంలో కారుచీకటే

- వాళ్లను నమ్మితే గోసపడుతం
- ప్రగతిని చూసి పట్టంకట్టండి
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను ఆశీర్వదించండి
- రాష్ట్రప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్
- సుంకెకు మద్దతుగా ప్రచారం

బోయినపల్లి, నవంబర్ 24: కాంగ్రెస్ పాలన వస్తే రాష్ట్రం కారు చీకట్లలో మగ్గడం ఖాయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మల్కాపూర్‌లో చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. సాగునీరు ప్రతి ఎకరానికీ అందేలా రూపకల్పన చేసి ప్రాజెక్టులు, కాలువలు నిర్మించారని తెలిపారు. ఉపాధి లేక ముంబై, భీవండీ, గల్ఫ్‌కు వలసవెళ్లిన వారు నేడు స్వగ్రామాలకు వచ్చి ఉపాధి పొందుతున్నారని చెప్పారు. మత్స్య, గీత కార్మికులు, గొల్ల కురమలు, ఎస్సీ, ఎస్టీ, బీసీల కుటుంబాల్లో వెలుగులు నింపారని చెప్పారు. కాంగ్రెస్ నేతలు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని, వాళ్లను నమ్మితే గోసపడుతామని హెచ్చరించారు. సుపరిపాలన చేస్తున్న కేసీఆర్‌కే మరోసారి పట్టం కట్టాలని కోరారు.

**మీ ఎమ్మెల్యే రవిశంకర్ చాలా మంచోడు..**

మీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చాలా మంచోడు. ఎమ్మెల్యే అనే గర్వంలేదని, అన్ని వర్గాలకు అండగా ఉంటున్నాడని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఎవరైనా కోపంతో మాటంటే పడతాడు గానీ, కక్షసాధింపు చర్యలకు పాల్పడే వ్యక్తి కాదన్నారు. కారు గుర్తుకు ఓటేసి మంచి మనసున్న సుంకెను మరోసారి చొప్పదండి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్‌రావు, జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, చెన్నాడి అమిత్‌కుమార్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఎంపీపీ వేణుగోపాల్, జడ్పీటీసీ ఉమాకొండయ్య, సెస్ డైరెక్టర్ సుధాకర్, ఆర్బీఎస్ మండల కన్వీనర్ లచ్చిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, వైస్‌ఎంపీపీ నాగయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొండయ్య, సర్పంచులు నరేశ్, రమేశ్, సత్యనారాయణరెడ్డి, కరుణ, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించండి

- ఇంటింటికెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించండి
- 26న సీఎం సభను విజయవంతం చేయండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్
- ఎమ్మెల్యే రమేశ్‌బాబు, ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడతో కలిసి నియోజకవర్గస్థాయి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు, పక్కన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కమార్, ఎమ్మెల్యే రమేశ్‌బాబు

వేములవాడ, నవంబర్ 24: ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికెళ్లి అభివృద్ధి, సంక్షేమం వివరించి ఓటు అడగాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సూచించారు. సంగీత నిలయంలో ఎమ్మెల్యే రమేశ్‌బాబు, ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనరసింహారావుతో కలిసి శుక్రవారం నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ, కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేని సంక్షేమ పథకాలను మన ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని, వాటన్నింటినీ క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి వివరించి ఓట్లు అడగాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు కష్టాలు, రైతులు పడ్డ ఇబ్బందులను గుర్తుచేస్తూ అప్రమత్తం చేయాలన్నారు. కలిసికట్టుగా ఐదు రోజుల శ్రమించి బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు విజయానికి ప్రతిఒక్కరూ శ్రమించాలని కోరారు. మన బలాన్ని మరోసారి చాటిచెబుదామన్నారు. సమావేశంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జగిత్యాల జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఎంపీపీలు వజ్రమ్మ, బైరగోని లావణ్య, రేవతి, ఉమా రాణి, గంగం స్వరూపారాణి, చంద్రయ్యగౌడ్, జడ్పీటీసీలు మ్యాకల రవి, ఏశ వాణి, గట్ల మీనయ్య, నాగం భూమయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు గోస్కుల రవి, మ్యాకల ఎల్లయ్య, మల్యాల దేవయ్య, కమలాకర్, సత్తిరెడ్డి గంగాప్రసాద్, సెస్ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**అభివృద్ధి కనిపించకుంటే కంటి పరీక్షలు చేయించుకోవాలె..**

వేములవాడలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? మీ కండ్లకు అభివృద్ధి కనిపించకపోతే సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలె. దేశంలో ఎక్కడాలేని రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయి. ఓట్ల కోసం ముసలి కన్నీరు కాస్తే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. ఆ సంస్కృతి మాకు లేదు. వేములవాడ భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీ చేతుల్లో భద్రంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకే ఓటేయండి. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేద్దాం. గడిచిన తొమ్మిదిన్నర ఏండ్లలో నియోజకవర్గంలో ₹5వేల కోట్లతో సంక్షేమం, అభివృద్ధి పథకాలు అమలు చేసినం. 68 వేల ఎకరాలకు సాగునీరు, నియోజకవర్గంలో ప్రాజెక్టులు, రైతు సంక్షేమానికి ₹1,700కోట్లు, సంక్షేమ పథకాలకు ₹1,400కోట్లు, రహదారుల నిర్మాణానికి ₹450కోట్లు, ఆలయ అభివృద్ధికి ₹280కోట్లు, ముంపు గ్రామాలకు ₹300కోట్లు చెల్లించినం. వేములవాడ పట్టణానికి ₹214కోట్లు వెచ్చించినం. విద్యారంగానికి ₹50 కోట్లు, వైద్యరంగానికి ₹35కోట్లు గ్రామీణాభివృద్ధికి ₹45 కోట్లు వెచ్చించినం. వేములవాడ గుడి చెరువులో 365 రోజులు నీళ్లు ఉండే విధంగా ₹18కోట్లతో మధ్యమానేరు జలాశయం నుంచి లిఫ్ట్ చేసుకున్నం.

*- చెన్నమనేని రమేశ్‌బాబు, ఎమ్మెల్యే (వేములవాడ)*

**కారు జోరును ఎవరూ ఆపలేరు..**

తన గెలుపు కోసం ఈ నాలుగైదు రోజులు కష్టపడితే ఐదేండ్లపాటు మీ కష్టాల్లో పాలుపంచుకొని మీ వెన్నంటి ఉంటా. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్నది. కారు జోరును ఎవరూ ఆపలేరు. క్షేత్రస్థాయిలో బలం మనకే ఉన్నది. కష్టపడి పని చేసి తన గెలుపునకు అందరూ సహకారం అందించాలె.

*- చల్మెడ లక్ష్మీనరసింహారావు, వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి*



సమావేశానికి హాజరైన నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు

## ప్రతిపక్షాల కుట్రలకు బలికావద్దు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- రంగంపేటలో కేటీఆర్‌కు మద్దతుగా గ్రామస్తుల ర్యాలీ

వీర్నపల్లి, నవంబర్ 24: ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న ప్రజలు కుట్రలకు బలికావద్దని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సూచించారు. శుక్రవారం వారు వీర్నపల్లి మండలం రంగంపేటలో సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. కేటీఆర్‌ను మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. అంతకుముందు మద్దిమల్లతండాలో కాంగ్రెస్, బీజేపీకి చెందిన 50మంది బీఆర్ఎస్‌లో చేరగా, కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్కడ జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, మండల కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తాటిలెంక ప్రభాకర్, యువజన విభాగం మండలాధ్యక్షుడు పొన్నం దేవరాజు, సర్పంచులు లింగం, జవహర్, ఎంపీటీసీ రేణుక, గ్రామశాఖ అధ్యక్షుడు కనకరాజు, నేతలు శ్రీరాంనాయక్, సంతోష్, మల్లయ్య, ప్రసాద్, బుగ్గయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, పక్కన నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి



నాయకులకు తీర్మాన పత్రాలు అందజేస్తున్న బెడబుడగజంగాల సభ్యులు

## మా మద్దతు రామన్నకే..

- ఏకగ్రీవ తీర్మానం చేసిన గౌడ, బెడబుడిగ జంగం సంఘం నేతలు

సిరిసిల్ల రూరల్, నవంబర్ 24: మున్సిపల్ పరిధిలోని రగుడులో గౌడ సంఘం సభ్యులు, పెద్దూరులో బెడబుడిగ సంఘాల సభ్యులు సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు ఇస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణికి తీర్మాన పత్రాలు అందజేశారు. మంత్రి కేటీఆర్‌కు మద్దతు తెలుపడంతో ఆయా సంఘాల నాయకులకు బీఆర్ఎస్ శ్రేణులు అభినందించారు. కార్యక్రమాల్లో ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ వొజ్జల అగ్గి రాములు, కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, నాయకులు పోచవేని ఎల్లయ్య యాదవ్, గుగ్గిళ్ల అజయ్‌గౌడ్, ఏశ పరశురాములు, వంగ చందు, వంగ వెంకటేశం, వంగ సత్తయ్య, లక్ష్మణ్, మల్లేశం, షేక్‌అలీ, సురేశ్, బాలరాజుగౌడ్, రాజలింగం, బెజ్జారం నారాయణగౌడ్, రవి, సత్తయ్య పాల్గొన్నారు.



నాయకులకు తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న గీత కార్మిక సంఘం సభ్యులు

## ఆశతో కాదు.. ఆశయంతో వస్తున్న

- ఒక్కసారి ఆదరించండి.. మీ సేవకుడిగా పని చేస్తా..
- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం

చందుర్తి, నవంబర్ 24: 'ఆశతో కాదు.. ప్రజలకు సేవ చేయాలనే ఆశయంతో వచ్చా.. ఒక్కసారి ఆదరిస్తే మీ సేవకుడిగా పని చేస్తా'.. అని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన రామన్నపేట, ఆసిరెడ్డిపల్లి, నర్సింగాపూర్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ, ప్రజా సేవ చేయాలని ఆశయంతో వచ్చిన తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఒకప్పుడు మారుమూల, మెట్ట ప్రాంతమైన చందుర్తి మండలాన్ని గోదావరి జలాలతో తెలంగాణ ప్రభుత్వం సస్యశ్యామలం చేసిందని తెలిపారు. భూగర్భజలాలు గణనీయంగా పెరగడంతో ప్రతిఇంటా సిరుల పంట పండుతున్నదని స్పష్టంచేశారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సుపరి పాలన అందించామని తెలిపారు. మరోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తామన్నారు. మరోసారి కారు గుర్తుకే బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఇక్కడ ఎంపీపీ బైరగోని లావణ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, సర్పంచులు దమ్మ ఆనందం, రాపెల్లి గంగాధర్, సీనియర్ నాయకులు నల్మాస్ వెంకట్‌రెడ్డి, మరాటి మల్లిక్, బైరగోని రమేశ్, నాయకులు ఏరెడ్డి రాజిరెడ్డి, గుడిసె రమేశ్, పోతరాజు నాగేశం, గ్రామశాఖ అధ్యక్షులు తిప్పని అజయ్, బొజ్జ దేవరాజు, ముత్యాల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఆసిరెడ్డిపల్లెలో మాట్లాడుతున్న వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు